పత్రికాప్రకటన                                                                                    కాకినాడ, మే 25, 2018

2017 - 18సంవత్సరం పెండింగ్ యూనిట్ల గ్రౌండింగ్ వెంటనే జరగాలి.

జిల్లాలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను యస్.సి, బిసి, కాపు మరియు మైనారిటీ కార్పోరేషన్ల ద్వారా మంజూరై పెండింగ్ లో ఉన్న వివిధ యూనిట్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున సూచించారు. శుక్రవారంనాడు జిల్లా కలెక్టరేట్ నుండి డివిజన్, మండల స్థాయిలోని ఆర్.డి.ఓలు, యం.పి.డి.ఓలు, బ్యాంకు అధికారులతో నిర్వహించిన విడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో వివిధ కార్పోరేషన్ల ద్వారా మంజూరైన యూనిట్లు సంతృప్తికరంగా ఉన్నాయని, ఇంకా వివిధ బ్యాంకులు మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్ చేయడం లేదా వాటి వివరాలు వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయవలసి ఉందని, ఈపనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మంజూరైన యూనిట్ల ఫోటో అప్ లోడింగ్ మొబైల్ యాప్ ఎపిఓబియమ్ యమ్ ఎస్ (APOBMMS) ద్వారా చేయవచ్చని జెసి సూచించారు. పెండింగ్ లో ఉన్న యూనిట్ల గ్రౌండింగ్ ను వచ్చే మూడు రోజులలో యం.పి.డిఓలు బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలన్నారు. డైలీ యూనిట్ల పై ప్రభుత్వం నుండి నిబంధనలు వచ్చిన తరువాత చేపట్టవచ్చన్నారు. జిల్లాలో సబ్సిడీ విడుదల చేయబడి, గ్రౌండింగ్ కాని యూనిట్ల విషయమై జాయింట్ కలక్టర్ స్పందిస్తూ, ఇటువంటి చర్యలు సమంజసం కాదని, ఈ విధంగా ఏఏ బ్యాంకుల వద్ద పెండింగ్ ఉన్నాయో వాటి వివరాలు ఇవ్వాలని సంబంధితాధికారులకు జె.సి సూచించారు. ఈ విషయాన్ని బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళతామన్నారు. జిల్లాలో ఉపాధి కల్పన ద్వారా పేదరిక నిర్మూలన కార్యక్రమాలకు బ్యాంకులు ప్రాధాన్యత ఇవ్వాలని జె.సి సూచించారు.

ఈ సమావేశంలో బి.సి కార్పోరేషన్ ఇ.డి యం.జ్యోతి, యస్.సి కార్పోరేషన్ ఇ.డి డేవిడ్, మైనారిటీ కార్పోరేషన్ ఇ.డి ప్రభాకరరావు, ఎల్.డి.యమ్ సుబ్రహ్మణ్యం, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

పారిశ్రామిక యూనిట్లపై సర్వేః- జిల్లాలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వివిధ పారిశ్రామిక యూనిట్లపై ప్రభుత్వం ప్రత్యేక సర్వే నిర్వహిస్తుందని, ఈ సర్వేలో రెవెన్యూ మరియు మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొని నిర్ణీత సమయంలో సర్వేపూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. జిల్లాలో 25వేల మేర ఉన్న పారిశ్రామిక యూనిట్లపై జరిపే ఈ సర్వే కోసం సంబందిత సిబ్బందికి ఉపకారవేతనం కూడా ఇస్తారన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలశాఖ జి.యం ఎ.వి.పటేల్, తదితరులు పాల్గొన్నారు.

(సమాచారశాఖచే జారీ)